**శుభాకాంక్షలు**

పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు దసరా పండుగ శుభాకాంక్షలు.

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

విజయదశమి శుభాకాంక్షలు

**సెలవు**

దసరా సందర్భంగా నేడు (12.10.2024) మా ఆఫీసుకు సెలవు. కావున ఆదివారం (13.10.2024) సంచిక వెలువడదు. పునర్దర్శనం సోమవారం.

- దీవకొండ దామోదర్‌రావు, సీఎండీ, తెలంగాణ పబ్లికేషన్స్

శనివారం SATURDAY 12.10.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 108 ‖ వెల (Price) రూ.6.50

సూర్యోదయం: 6-08, సూర్యాస్తమయం: 5-56. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం తిథి: నవమి ఉదయం 10-59 వరకు, తదుపరి దశమి. నక్షత్రం: శ్రవణం తెల్లవారుజామున 4-28 వరకు. వర్జ్యం: ఉదయం 9-16 నుంచి ఉదయం 10-48 వరకు. రాహుకాలం: ఉదయం 9-05 నుంచి ఉదయం 10-34 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-09 నుంచి ఉదయం 7-43 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-28 నుంచి రాత్రి 8-00 వరకు. దసరా పండుగ.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


• వీటిని కట్టడమా?

## ఏది సర్కారుకు ఉండాల్సిన ప్రాధాన్యం?!

• వీటిని కూల్చడమా?



ఇది వరంగల్ హెల్త్‌సిటీలో కేసీఆర్ ప్రభుత్వం మొదలుపెట్టిన మల్టీ సూపర్ స్పెషాలిటీ దవాఖాన. కరోనా కాలంలో పేదల కష్టాలను గుర్తించిన కేసీఆర్ సర్కారు వారికి ఆరోగ్య సమస్యలు ఉండకూడదని తెలంగాణలో ఐదు మల్టీ స్పెషాలిటీ దవాఖానల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో 27 అంతస్థులతో హాస్పిటల్ నిర్మాణానికి 2021 జూన్ 21న కేసీఆర్ శంకుస్థాపన చేశారు. రెండు వేల పడకల సామర్థ్యంతో ఉత్తర తెలంగాణ ప్రజలకు సంజీవనిలాంటి ఈ దవాఖాన పనులు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే 80 శాతం పూర్తయ్యాయి. మిగతా 20 శాతం పనులు పూర్తి చేయడానికి, కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడానికి రేవంత్ ప్రభుత్వం వద్ద 'నిధులు' లేవట! పైగా దవాఖాన నిర్మాణాల్లో అక్రమాలు జరిగాయని విజిలెన్స్ విచారణలు. కాంగ్రెస్ సర్కారు వచ్చిన ఈ 10 నెలల కాలంలో ఈ దవాఖానతో పాటు, మిగతా ఏ టిమ్స్‌లోనూ తట్టెడు మట్టి ఎత్తలేదు. ఒక్క ఇటుక పేర్చలేదు. ఎప్పుడో అందుబాటులోకి రావాల్సిన ఈ దవాఖానలు.. ఇంకా మొండి గోడలతోనే దర్శనమిస్తున్నయి.



మరేం చేస్తున్నది రేవంత్ ప్రభుత్వం! ఎక్కడా దిక్కులేక ఇలా పేదలు మూసీ తీరంలోనో, చెరువుల ఒడ్డునో చిన్న గుడిసె వేసుకుంటే, సుందరీకరణ పేరుతో వాటిని కూల్చేస్తున్నది. కేవలం 20- 30 శాతం పనులు చేస్తే నిర్మాణం పూర్తయి, పేదలకు అద్భుతమైన దవాఖానలు అందుబాటులోకి వచ్చే అవకాశమున్నా, వాటికి నిధుల కొరత, అప్పుల భారం సాకుగా చూపుతున్న రేవంత్ ప్రభుత్వం... లక్షన్నర కోట్లు అప్పుతెచ్చి, ఖర్చు పెట్టి, మూసీని సుందరీకరిస్తుందట. అందుకోసం 'సామాన్లు తీస్కొంటమయ్యా జర ఉండుర్రి' అని అవ్వ బతిమిలాడినా.. 'నా పలక లోపలున్నది' అంటూ చిన్నోడు గుక్కపెట్టి ఏడ్చినా కనికరించకుండా ఇండ్ల కూల్చివేతకు దిగుతున్నది.

సున్నంచెరువులో హైడ్రా కూల్చివేసిన శిథిలాల మధ్యనే కాలం వెళ్లదీస్తున్నదీ వృద్ధురాలు యాదమ్మ. సుమారు రెండు నెలల క్రితం ఎటువంటి ప్రత్యామ్నాయం చూపకుండా ప్రభుత్వం పేదల ఇండ్లు కూల్చివేయడంతో.. ఎక్కడికి పోవాలో తెలియని నిర్వాసితులు అవే శిథిలాల మధ్య తాత్కాలిక టెంట్లు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. బయటకు పోదా మంటే కిరాయి 10 వేల నుంచి 15 వేల వరకు ఉందని వాపోతున్నారు. ఈ ఇండ్లకు కరెంట్ కూడా కట్ చేయడంతో అంధకారంలోనే మగ్గుతున్నారు. రాత్రయితే ఎప్పుడేం జరుగుతుందో.. ఒకవైపు పాములు, మరో వైపు దోమల భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. శిథిలాల మధ్యే గర్భిణులు, వృద్ధులు, చిన్నపిల్లలు కూడా ఉండటంతో ఏ నిముషానికి ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందో తెలియక భయంతో వణికిపోతున్నారు.



# సుందర మూసీ అంత అర్జెంటా?

ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తొలినాళ్లు అవి. ప్రజలు విద్యుత్తు కోతలతో సతమతమవుతున్నారు. కేసీఆర్ వందల కోట్లు ఖర్చు పెట్టి పంపిణీ వ్యవస్థను మెరుగుపరిచి, కొద్ది నెలల్లోనే 24 గంటల కరెంటు ఇచ్చారు.

తాగు, సాగు నీళ్ల కోసం బోర్లు వేసీవేసీ ప్రజలు భోరుమంటున్నారు. కేసీఆర్ మిషన్ కాకతీయ చేపట్టి, చెరువులన్నీ పటిష్ఠ పరిచి, భూగర్భ జలాలను పెంచారు.

ప్రజలు గుక్కెడు తాగునీళ్లు లేక సతమతమవుతున్నారు. కేసీఆర్ మిషన్ భగీరథ చేపట్టి ఇంటింటికీ నల్లా పెట్టి నీళ్లిచ్చారు.

సాగునీళ్లు దొరక్క, పంటలు పండక, రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టి రాష్ట్రానికి నీటి కొరత తీర్చారు.

ప్రాజెక్టులన్నీ దశాబ్దాల తరబడి పెండింగ్‌లో పడి.. పాలమూరు వలసల జిల్లాగా మారిపోతే, యుద్ధ ప్రాతిపదికన అక్కడి ప్రాజెక్టులన్నీ పూర్తి చేయించి, బంగారు పంటల జిల్లాగా తీర్చిదిద్దారు.

ఫ్లోరైడ్ భూతంతో నల్లగొండ ప్రజలు దశాబ్దాల పాటు అతలాకుతలమైతే, మంచి తాగునీళ్లిచ్చి వాళ్ల గోస తీర్చారు.

ఇట్లా చెప్పుకుంటూ పోతే వందల పథకాలు కనిపిస్తాయి. ఇవన్నీ ప్రజలు కోరుకున్నవి. వాళ్లకు అత్యవసరమైనవి. అందుకే కేసీఆర్ వాటిని తన మొదటి ఎజెండాగా తీసుకున్నారు. తీసుకోవడమే కాదు.. ఆయా పథకాలను పూర్తి చేసి, సమస్యలను పరిష్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ఆస్తుల కల్పన కోసం అవసరమైతే అప్పులు కూడా చేసారు!

కేసీఆర్ ప్రజల సమస్యలు తీర్చడం కోసం అప్పులు చేస్తే దాని మీద విష ప్రచారం చేసిన కాంగ్రెస్, ఇప్పుడు లక్షన్నర కోట్లు అప్పు చేసి, అదీ ప్రపంచబ్యాంకు తదితర సంస్థల షరతులకు తలొగ్గి మూసీని సుందరీకరించాల్సిన అవసరం ఉందా? రాష్ట్రంపై రుణభారం పడుతుందని నాటి వైఎస్ - కాంగ్రెస్ ప్రభుత్వమే మూసీ సుందరీకరణను పక్కనపెట్టినట్టు ఆ పార్టీ ముఖ్యనేత కేవీపీయే చెప్పారు. మరి ఉమ్మడి రాష్ట్రమే భరించలేని మూసీ సోకు రుణభారాన్ని ఇప్పుడు అర్జెంటుగా ఇండ్లు కూల్చి తెలంగాణపై మోపడం అవసరమా?

**దవాఖానలు, పాఠశాలలు ప్రజలకు అత్యవసరం. అవి కావాలని ప్రజలు అడుగుతున్నరు కూడా! మరి మూసీని సుందరీకరించాలని ఇప్పుడు ఎవరు అడిగారు? పేదల ఇండ్లు పడగొట్టి, లక్షన్నర కోట్లు అప్పు తెచ్చి, పేరికోరి వివాదాస్పద కంపెనీలతో బిడ్లు వేయించి, అంత అర్జంటుగా మూసీని సుందరీకరించాల్సిన అవసరం ఏమున్నది?**

## సమస్యల వలయంలో యావత్తు తెలంగాణ

- విద్య, వైద్యం, పరిపాలన.. రాష్ట్రంలో అన్నింటా సమస్యలే
- ఇవన్నీ పట్టించుకోకుండా మూసీ సోకుపైనే మక్కువ
- పేదల ఇండ్లను కూల్చడంపైనే రేవంత్ సర్కారు ధ్యాస
- పది నెలల్లో రూ.73 వేల కోట్లకు చేరిన రాష్ట్ర అప్పు
- మూసీకి రూ.1.5 లక్షల కోట్లు ఎలా తెస్తారన్నది ప్రశ్న

(స్పెషల్ టాస్క్ బ్యూరో)


హైదరాబాద్, అక్టోబర్ 11 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వాలు ప్రజలకు అవసరమైన నిర్మాణాలు చేపట్టాలి. స్కూళ్లు, దవాఖానలు, రోడ్లు, పోలీస్ స్టేషన్లు, ప్రభుత్వ కార్యాలయాలు.. ఇలా ప్రజలు కోరుకునే, ప్రజోపయోగమైన పనులపై దృష్టిపెట్టాలి. కానీ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం నిర్మాణాత్మక పనులు వదిలిపెట్టి సుందరీకరణపై దృష్టిపెట్టింది. దీనిపై రాజకీయ విశ్లేషకులు, ఆర్థిక నిపుణులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో మునిగిపోయిందంటూ ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదాయ మార్గాలు అన్వేషించాల్సింది పోయి..రూ.లక్షన్నర కోట్ల అప్పును తెలంగాణ బిడ్డల మీద పెట్టేందుకు సిద్ధమైందని విమర్శిస్తున్నారు. పేదల గుడిసెలు పీకేసి.. మధ్యతరగతి ప్రజలు ఇటుక ఇటుక పోగేసి కట్టుకున్న ఇండ్లను కూల్చేసి.. వేలాది మంది ఉద్యోగుల జీవితకాల కష్టాన్ని మూసీలో జలస్థాపితం చేస్తూ..

› 2వ పేజీలో

## రిజిస్ట్రేషన్లపై 'హైడ్రా' బాంబ్!

- సెప్టెంబర్‌లోనూ పడిపోయిన లావాదేవీలు
- బుల్డోజర్ల భయంతో ఇండ్లు, ఫ్లాట్ల కొనుగోళ్లు డౌన్
- ప్లాట్లు కొందామన్నా ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ టెన్షన్
- ఆగస్టుతో పోల్చితే 28 శాతం తగ్గిన ఆదాయం
- నిరుటి కన్నా 20 శాతం తగ్గిన లావాదేవీలు
- ఖజానాకు 30 శాతం మేర తగ్గిన రాబడి › 2
- బెంబేలెత్తుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు

## ప్రార్థనా మందిరాలపై ఆర్‌బీ ఎక్స్




- ఇండ్లు, గురుద్వార, హనుమాన్ మందిరాలకు మార్కింగ్
- కూల్చకుండా స్టే ఇవ్వాలంటూ హౌస్ మోషన్ పిటిషన్
- దసరా సెలవుల తర్వాత విచారించనున్న రాష్ట్ర హైకోర్టు
- అత్యవసర విచారణకు నిరాకరించిన న్యాయస్థానం › 2

• టీచర్లతో పెట్టుకోవద్దు!



షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గులో శుక్రవారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. టీచర్లతో పెట్టుకుంటే పోలింగ్ రోజున పోలింగ్ బూత్‌ల్లో చేయాల్సింది చేస్తారని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు

### ఎస్సీలు, బీసీల ఒత్తిడికి తలొగ్గిన సర్కారు

## 60 రోజుల్లో కులగణన

- ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పును అమలుచేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆందోళన, నిరసనలు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు కొన్ని నెలలుగా బీసీ సంఘాల భారీ ఉద్యమాలు
- అన్ని వర్గాల ఒత్తిడితో దిగివచ్చిన రేవంత్‌రెడ్డి సర్కారు

హైదరాబాద్, అక్టోబర్ 11 (నమస్తే తెలంగాణ): ప్రజా పోరాటాలకు రాష్ట్ర ప్రభుత్వం తలవంచింది. ఎస్సీ, ఎస్టీ, బీసీలతోపాటు నిరుద్యోగుల ఆందోళనలకు రేవంత్ సర్కారు దిగివచ్చింది. 60 రోజుల్లో సమగ్ర కులగణన పూర్తి చేయాలని నిర్ణయించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలవారీగా ఆర్థిక, విద్య, ఉద్యోగ రాజకీయ రంగాలపై సమగ్ర సర్వే నిర్వహించాలని › 10వ పేజీలో

### ఇందిరమ్మ ఇండ్లకు కమిటీలు!

పంచాయతీలు, మున్సిపల్ వార్డుల వారీగా ఏర్పాటు

ప్రభుత్వ జీవో జారీ

మార్గదర్శకాలు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నాయని విమర్శలు › 10

## రైతుకు ఏదీ భరోసా?

- ఇంకా అందని వానకాలం పెట్టుబడిసాయం
- పంటకాలం పూర్తికావస్తున్నా ఎదురుచూపులే
- యాసంగి సమీపిస్తున్నా పట్టించుకోని సర్కారు

1.53 కోట్ల ఎకరాలకు రూ.11,475 కోట్ల రైతుభరోసా సాయాన్నే ప్రభుత్వం రుణమాఫీకి మళ్లించిందని అన్నదాతల గుర్రు


హైదరాబాద్, అక్టోబర్ 11(నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ సర్కారు రైతు భరోసా హామీ అందని ద్రాక్షగానే మిగిలింది. వానకాలం పంట గడువు పూర్తికావస్తున్నా అన్నదాతకు ఎదురుచూపులు తప్పడం లేదు. యాసంగికి రైతు భరోసా కింద ఇవ్వాల్సిన పెట్టుబడి సాయం పంపిణీకి గడువు దగ్గర పడింది. అయినా ప్రభుత్వంలో చలనం లేదు. ఒక కారుకు ఎకరానికి › 3వ పేజీలో



నిజామాబాద్ జిల్లా చందూరు మండల కేంద్రంలో వరి కోతలు చేపట్టిన రైతు

### పత్తా లేని ధాన్యం కొనుగోళ్లు!

- వరి కోతలు ప్రారంభమైనా నిర్లిప్తత వీడని రేవంత్ సర్కార్
- ఏర్పాట్లలో అధికారుల వైఫల్యం.. మిల్లర్ల సహాయ నిరాకరణ
- తీరుబడిగా మంత్రుల కమిటీ.. తొలి విడత చర్చలు విఫలం › 3
- పాలసీ లేదు.. మిల్లర్లతో ఒప్పందం లేదు.. గన్నీ సంచుల్లేవు



అణ్వాయుధాలపై పోరాటానికి

## శాంతి నోబెల్

జపాన్ సంస్థ నిహన్ హిడంక్యోకు ప్రతిష్ఠాత్మక పురస్కారం › 7





### 'నవ భారత్'లో ఆకలి కేకలు

- ప్రపంచ ఆకలి సూచీలో దేశానికి 105వ స్థానం
- 'ఆందోళనకర' విభాగంలో ఇండియాకు చోటు
- పిల్లల్లో తీవ్రమైన పోషకాహార లోపం › 7

### మీ స్కిల్స్‌పై మీకే నమ్మకం లేదు!

అందుకే మీ పిల్లలను ప్రైవేట్‌కు పంపుతున్నరు

ప్రభుత్వ టీచర్లపై మంత్రి కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు › 10